## ఎట్టకేలకు చిక్కిన చైన్‌స్నాచర్లు

**నవాబుపేట, జూలై 9, ప్రభాతవార్త :** వారం రోజులుగా శ్రమకోర్చీ ఎట్టకేలకు పోలీసులు చైన్‌స్నాచర్లను అరెస్ట్ చేశారు. బుధవారం న్యాస్థానంలో హాజరు పరిచారు. చైన్‌స్నాచర్ల వివారాలను మోమిన్‌పేట సిఐ వెంకటేశ్ తెలిపారు. జూన్ 25 న సాయంత్రం 5 గంటల ప్రాంతంలో మండల పరిధిలోని ఎత్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన వంటరిగా ఉన్న వృద్ధురాలు మీనపల్లి సత్యమ్మ మెడలో నుండి మంగారు ఆబరణం ఆర్థ తులం, (40) గుండ్లు అపహరించిన సంఘటన చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో బాధిత వృద్ధురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ అరుణ్‌కుమార్ ధర్యాప్తు ప్రారంభించారు. అనుమానితులను విచారించారు. ఎట్టకేలకు నేరానికి పాల్పడిన వారిని గుర్తించారు. ఈ ఘటనకు పాల్పడిన వారు రాజస్థాన్‌కు చెందిన వారుగా నిర్ధారించుకుని వేట మొదలు పాట్టారు ఎట్టకేలకు నింధితులైనా సెవరాం, దీపరాంలను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరిచారు. నింధితులను అరెస్ట్ చేసిన సిబ్బందిని సిఐ అభినందించారు.





రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త



## నందిగామాలో ట్రాక్టర్ బోల్తా

### ఇద్దరు పంచాయతీ సిబ్బందికి గాయాలు

**నందిగామ, జూలై 9 ప్రభాతవార్త :** నందిగామ శివార్లో ట్రాక్టర్ బోల్తా పడి ఇరువురు గ్రామపంచాయతీ సిబ్బందికి తీవ్ర గాయాలు ఆయన సంఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది .సంఘటన వివరాల్లోకి వెళ్తే .. నందిగామ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పిట్టలగూడ గ్రామంలో ఓ వృద్ధ మహిళ మృతి చెందడంతో అంత్యక్రియల కోసం జి పి సిబ్బంది వాటర్ ట్యాంకర్ ట్రాలీతో ఉన్న ట్రాక్టర్‌ను పంపించారు. అంత్యక్రియలు పూర్తి చేసి తిరిగి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనతో ట్రాక్టర్ పై ఉన్న ఎర్రగారి సాయిలు, వెంకటయ్య అనే వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగ వెనువెంటనే పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి షాద్నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో వెంకటయ్య కు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

# స్పెషల్ షో అట్టర్ ఫ్లాప్



- పడకేసిన ప్రత్యేక అధికారుల పాలన
- నిధులు లేక నీరసిస్తున్న పంచాయతీలు
- గత ఏడాది జనవరితో ముగిసిన పాలకవర్గాలు
- ఉత్సవ విగ్రహాలుగా స్పెషల్ ఆఫీసర్లు
- పారిశుధ్య నిర్వహణపై పర్యవేక్షణ నిల్
- ముసురుకుంటున్న సీజనల్ వ్యాధులు
- రూ.లక్ష నుంచి రూ.3 లక్షలు సొంత ఖర్చు పెట్టిన కార్యదర్శులు
- ప్రభుత్వం నుంచి మంజూరు కాని బిల్లులు
- మల్టిపుల్ వర్కర్ల వేతనాలు మాత్రమే జమ

2లో

# గంజాయి గ్యాంగ్

## కోణార్క్ ఎక్స్‌ప్రెస్ అడ్డా




**తెలంగాణలో సరిహద్దు ప్రాంతాలు గంజాయి రవాణాకు చిరునామాలుగా మారుతున్నాయి. నిఘా వ్యవస్థను కట్టుదిట్టం చేయాలని సీఎం ఎంత మొత్తుకుంటున్నా పోలీసుశాఖలో కొంతమంది అధికారులకు చురుకు పుట్టడంలేదు. గంజాయి రవాణా కోసం అత్యంత భద్రతా వ్యవస్థ మధ్య నడుస్తున్న ప్రయాణికుల రైళ్లనే వినియోగిస్తూ కేటుగాళ్లు పోలీసులకే సవాలు విసురుతున్నారు. యువతను మత్తుకు బానిసగా మారుస్తున్న గంజాయి వినియోగానికి జిల్లా పరిధిలోని తాండూరు గేట్‌వేగా మారుతోంది. ఈ నేపథ్యంలో గంజాయి అక్రమ రవాణాపై 'వార్త' ప్రత్యేక కథనం.**

- ఒరిస్సా టూ వికారాబాద్ యథేచ్ఛగా రవాణా
- తాండూరు రైల్వేస్టేషన్ ప్రాంతంలో డంప్
- జిల్లా వ్యాప్తంగా మార్కెట్లోకి తరలింపు
- రిసార్టులలోనూ గంజాయితో యంజాయ్
- మొక్కుబడి దాడులతో సరిపెడుతున్న పోలీసులు
- జనరల్ బోగీల్లో తనిఖీలు శూన్యం

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ జిల్లా గంజాయికి కేంద్రంగా మారుతోంది. ఒరిస్సా నుంచి ముంబాయికి రవాణా అవుతోంది. పనిలో పనిగా ఇదే రైళ్లొంచి తాండూరు రైల్వేస్టేషన్‌లో డంప్ చేస్తున్నట్లు తెలుస్తోంది. భువనేశ్వర్ నుంచి ముంబాయి వెళ్లే కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో వారానికి మూడుసార్లు గంజాయి రవాణా జరుగుతున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. మధ్యాహ్నం సమయంలో తాండూరు రైల్వేస్టేషన్‌లో కోణార్క్ నిలుస్తుంది. ఈ రైలులో విపరీతమైన రద్దీ ఉండటం కారణంగా రైల్వే అధికారులు జనరల్ బోగీలను పెద్దగా తనిఖీ చేయడం లేదని తెలుస్తున్నది. అయితే, రైల్వేస్టేషన్‌పై నిఘా పెట్టాల్సిన పోలీసు, ఆబ్కారీ అధికారులు మాత్రం మొక్కుబడిగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అప్పుడప్పుడు దాడులు నిర్వహించడం రివాజుగా మార్చుకున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ముంబాయికి చెందిన కొన్ని ముఠాలు ఒరిస్సా నుంచి గంజాయి రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ముఠాల మధ్య తగాదాలు వచ్చినప్పుడే గంజాయి సమాచారం బయట పడుతుందని అంటున్నారు.. పెద్ద ఎత్తున తాండూరు రైల్వేస్టేషన్‌లో గంజాయి సంచులు దించుతున్నారని, ఒక్కోసారి రైల్వేస్టేషన్‌కు కిలోమీటరు దూరంలోనే సంచులను ట్రాక్‌లపై పడేస్తున్నట్లు సమాచారం. జిల్లాలో గుట్టుగా అమ్మకాలు చేపట్టే చోటా గ్యాంగులకు ముందుస్తుగా సమాచారం ఉంటుందని, అక్కడి నుంచి గోప్యంగా మార్కెట్లోకి తరలిస్తున్నట్లు తెలిసింది. తాండూరు నుంచి వికారాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. గతంలో బిచ్చగాళ్లు, ఫ్లాట్‌ఫారాలను అడ్డాగా చేసుకుని జీవించేవారు మాత్రమే గంజాయి సేవించేవారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇంటర్, డిగ్రీ విద్యార్థులలో చాలామంది యువకులు సిగరెట్లతో పాటు గంజాయికీ అలవాటు పడ్డారు. ఐదారేండ్లుగా మరీ ఎక్కువగా గంజాయి బారినపడ్డారని ఓ అంచనా. పలు పాన్‌షాపుల్లో, టీస్టాళ్లకు ఆనుకుని ఉండే దుకాణాలలో విక్రయిస్తున్నారు. మత్తుకు బానిసలైన యువకులు పలుమార్లు ఘర్షణ కూడా పడ్డారు. పోలీసు,

మిగతా 2లో

# మొక్కుబడిగా వద్దు

- మొక్కలు నాటడంతోనే బాధ్యత తీరిపోదు
- వాటిని సంరక్షించినపుడే సార్థకత
- అధికారులకు కలెక్టర్ ఆదేశం
- ఎమ్మెల్యేతో కలిసి నవాబుపేట మండలంలో సుడిగాలి పర్యటన
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలన
- చించల్‌పేట ప్రభుత్వ పాఠశాలలో మాటా మంతీ
- పాఠ్యాంశాల బోధనపై ఆరా



మొక్కలు నాటుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎమ్మెల్యే యాదయ్య

**నవాబుపేట, జూలై 9, ప్రభాతవార్త :** జిలాన కలెక్టర్ ప్రతీక్‌జైన్, స్థానిక చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్యాతో కలిసి బుధవారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండల పరిధిలోని చించల్‌పేట, అత్తాపూర్, అక్నాపూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్ణిత సమయంలో ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ము

మిగతా 2లో



కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెల దృశ్యం

## కుక్కల దాడిలో 21 జీవాలు మృతి

### రూ.2లక్షల నష్టం

**కేశంపేట, జులై 9 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని చౌలపల్లి గ్రామ శివారులో మంగళవారం అర్ధరాత్రి గ్రామానికి చెందిన రైతు ఎలిగపల్లి కృష్ణయ్య వ్యవసాయ పొలంలో ఉన్న గొర్రెల మందపై ముక్కుమ్మడిగా కుక్కల గుంపు అకస్మాత్తుగా దాడి చేశాయి. ఈ ఘటనలో మొత్తం 21 గొర్రెలు మృతి చెందాయి. వీటి విలువ సుమారుగా రూ.2 లక్షల ఉంటుందని బాధిత

మిగతా 2లో



గురుకుల పాఠశాలను తనిఖీ చేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా

## అందరికి పుస్తకాలు అందాయా?

- విద్యార్థుల నుంచి ఆరా తీసిన అదనపు కలెక్టర్ రాధికగుప్తా
- మండలంలో వివిధ పాఠశాలలు ఆకస్మిక తనిఖీ
- ప్రభుత్వం కల్పించే సదుపాయాలు అన్నీ ఇవ్వాలని అధికారులకు ఆదేశం

**శామీర్‌పేట, జూలై 9, ప్రభాతవార్త :** గురుకులాల లక్ష్యం సామాన్యుల పిల్లలకు ఉత్తమ విద్యను అందించటమే లక్ష్యమని, పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న వసతులను పూర్తి స్థాయిలో ఉండేలా చూడటం, అధికారుల బాధ్యత అని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా అన్నారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో ఉన్న మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలను, కళాశాలను, తుర్కపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రత, విద్యా బోధన వంటి ముఖ్య అంశాలపై సమగ్రంగా ఆమె పరిశీలించారు. విద్యార్థులు కష్టపడి చదవి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిషత్ బాగుంటుం దన్నారు. పాఠశాలల్లో వసతులు ఎలా ఉన్నాయని, భోజనం ఎలా ఉంటుం దని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకుని,

మిగతా 2లో

# స్పెషల్ అధికారులు గ్రామాల్లో తిరగాలి

- బుధ, శుక్రవారం పాఠశాలలు విజిట్
- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** పిల్లల హక్కులను కాపాడటం, బాలల హక్కుల సంరక్షణ ప్రధాన బాధ్యత అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. జిల్లాలో తహశీల్దార్‌లు సబ్‌సెంటర్‌లు, సబ్‌స్టేషన్‌లకు సరిపడా భూములను గుర్తించాలన్నారు. ప్రతి బుధవారం, శుక్రవారం మండలానికి సంభందించిన స్పెషల్ అధికారులు (ఎంఆర్ఓ, ఎంపీడీఓ)లు పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేయాలన్నారు. మండలాల్లో చెంచు కుటుంబాలు ఉన్నట్లయితే స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడి ప్రతి ఇంటికి 80 చదరపు గజాల భూమిని కేటాయించుటకు ప్రతి పాదనలు పంపించాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లో రిజెక్ట్ చేయరాదని, ఇకేవైసీ చేస్తే ఎంఆర్ఓ లాగిన్‌లో వెళ్తుందన్నారు.ఎన్ని వచ్చాయి, ఇప్పటివరకు ఎన్ని పూర్తి చేశారు. మండలాల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. బుధవారం కలెక్టర్‌రేట్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలు నుండి అన్ని మండలాల ఎంపీడీఓలు, తహశీల్దార్‌లకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బాల కార్మిక నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, బాల బాలికలను పనుల్లో పెట్టుకోవడం చట్ట రీత్యా నేరమనే విషయాన్ని యజమానులకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు.బాలలు దేశ భవిష్యత్తు వారి బల్యాన్ని కాపాడటమే సమాజం యొక్క ప్రధాన బాధ్యత అని అన్నారు. బారతదేశం బాల కార్మికుల సంరక్షణకు,వారి హక్కుల పరిరక్షణకు స్పష్టమైన చట్టాలను అమలు చేస్తుందన్నారు.14 సంవత్సరాల లోపలున్న పిల్లలలను ఎలాంటి వృత్తులలో నియమించడం నేరంగా పరిగణించబడుతుందని,14 సంవత్సరాలలోపు పిల్లలను ఏ విధమైన వాణిజ్యరంగాల్లోనైనా పని చేయించడం నిషిద్ధమన్నారు.అంతేగాక 14=18 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలను కూడా ప్రమాదకరమైన వృత్తులలో పెట్టడం నేరం అన్నారు.ఈ చట్టం ఉల్లంఘనకు సంభదించి జైలుశిక్ష,జరిమానాలు లాంటి కఠినమైన శిక్షలను విధించే నిబంధనలు ఉంటాయన్నారు.బాల కార్మి నియంత్రణ నిషేద చట్టం 1986,సవరణ 2016 చట్టంను కఠినంగా అముల చేయాలని అధికారులకు సూచించారు.బాలల హక్కులను పరిరక్షించేందుకు సమగ్ర అవగామన కార్యక్రమాలు,స్కూళ్ళలో ప్రచారాలు, గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.జిల్లా కార్మిక శాఖ అసిస్టేంట్ లేబర్ కమీషనర్ యాదయ్య బాల కార్మిక చట్టం,గ్రామస్థాయిలో ఇన్స్పెక్టర్‌ల యొక్క విధుల గురించి పిపిటీ ద్వారా వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సుధీర్, అసిస్టేంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, డీఈఓ రేణుకాదేవి,డిపిఓ జయసుధ, డిసిపీఓ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## రేపు మాడుగులకు మంత్రులు రాక

- అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- పర్యటన విజయవంతం చేయాలని కాంగ్రెస్ నేతల పిలుపు

**మాడుగుల, జూలై 9, ప్రభాతవార్త:** మాడుగుల మండలంలో శుక్రవారం మంత్రుల పర్యటన విజయవంతం చేయాలని టిపిసిసి కార్యవర్గ సభ్యులు సూదిని రామ్ రెడ్డి మాడుగుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం మాడుగుల మండల కేంద్రంలో పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహా, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావులు పర్యటిస్తున్నట్లు వారు తెలిపారు. మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాడుగుల దేవరకొండ రోడ్డు, మాడుగుల కోనాపూర్ రోడ్డు , గ్రంథాలయ భవనం, కళాశాల అదనపు గదులు పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేయనునట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొత్త పాండు గౌడ్ నాయకులు సూదిని కొండల్‌రెడ్డి, బొజ్జ సాయిరెడ్డి, జంగయ్య, మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, సూదిని శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిపిసిసి సభ్యులు సూదిని రాంరెడ్డి

# కలెక్టరేట్‌లో తెలంగాణ సాంస్కృతిక సారథి

- మూడు రోజుల పాటు కార్యక్రమాలు
- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 9, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి సంబరాలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తుందని, జిల్లాలో మూడు రోజుల పాటు కళాకారులచేత ఇందిరా మహిళాశక్తి పథకాలతో పాటు అభివృద్ధిపై కళాకారులు ప్రచారం చేస్తారని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టరన రాధికగుప్తా పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో ఇందిరా మహిళా శక్తి పథకాలను, అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించటానికి తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రచారం చేయటానికి వాహనాలను ఆమె ప్రారంభించారు. జిల్లాలో ఈ నెల 9వ తేదీ నుంచి 11వరకు నిర్వహించటానికి వాహనాల్లో కళాకారులు వెళ్లి ప్రచారం నిర్వహించటానికి వాహనాలకు ఆమె జెండాలు ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ హరి ప్రియ, డిఆర్‌డిఓ సాంబశివరావు, ఏఓ రాంమోహన్, టిఎస్ఎస్ కళాకారుల బృందం, తదితరులు పాల్గొన్నారు.



సాంస్కృతిక సారథి కళాకారుల ప్రచార వాహనాలను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ రాధికగుప్తా, పాల్గొన్న జిల్లా అధికారుల దృశ్యం

### మహేష్ కుమార్ గౌడ్‌కు అభినందనలు తెలిపిన శ్రవణ్ కుమార్



బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని సన్మానిస్తున్న ధమ్మని శ్రవణ్ కుమార్

**పేట్ బషీరాబాద్, జూలై 9, ప్రభాతవార్త**

జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిలు పాల్గొన్న సమావేశం ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని దిగ్విజయంగా చేసిన సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని బుధవారం మేడ్చల్ మల్కాజ్గిరి డి.సి.సి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ కలిసి అభినందనలు తెలిపి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజా జేమ్స్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డిలు, 125 డివిజన్ అధ్యక్షులు ఎండి లాయాక్ బాయ్, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, 127 డివిజన్ అధ్యక్షులు పెరికి శివ, 128 డివిజన్ అధ్యక్షులు పండరి రావు, 129 డివిజన్ అధ్యక్షులు సంతోష్ కుమార్, 130 డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, 131 డివిజన్ అధ్యక్షులు ఎండి జాకీర్, 132 డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధికి సహకరించండి.. జడ్‌సికి కార్పొరేటర్ వినతి



జడ్‌సికి వినతి పత్రం అందిస్తున్న జితేందర్‌నాథ్

**అల్వాల్, జూలై 9 ప్రభాతవార్త:** అభివృద్ధికి సహకరించాలని కూకట్‌పల్లి జడ్‌సిని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ కోరారు. మల్లారెడ్డి కాలనీ, సురభి కాలనీ, ప్రశాంత్ విహార్, మల్లిఖార్జున్ నగర్‌లలో సిసి రోడ్లు, పార్కు అభివృద్ధి, క్రీడా సామగ్రి ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ జడ్‌సిని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున్, గురునాథం తివారి, రామక్రిష్ణ, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నూతన సిఐని కలిసిన బిజెపి నేతలు



సిఐతో బిజెపి నేతలు

**అల్వాల్, జూలై 9 ప్రభాతవార్త:** అల్వాల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిని ప్రశాంత్‌ను భారతీయ జనతా పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతి భద్రతలు పరిరక్షణలో సహకరించాలని ఈ సందర్భంగా సిఐ నేతలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు దండుగుల వెంకటేష్, మల్లిఖార్జున్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ఏడుపాయల అమ్మవారికి పూజలు నిర్వహించిన కృష్ణగౌడ్



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న కృష్ణగౌడ్

**హైదరాబాద్, జులై 9 ప్రభాతవార్త:** అంబర్‌పేట గౌడ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తొలుపునూరి కృష్ణగౌడ్ ఏడుపాయల అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సకాలంలో సజావుగా కురవాలని, పంటలు బాగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. గౌడ సంఘం అభివృద్ధికి తనవంతు సహాయ సహకాలను అందిస్తానని, గౌడకులస్తులు రాజకీయంగా రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణగుప్తా, శ్రీనివాస్‌గౌడ్, హరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్ నర్సాపూర్ శ్రీ రోడ్ నుండి ఇండస్ట్రియల్ ఏరియా వరకు నిర్వహిస్తున్న ర్యాలీలో పాల్గొన్న నాయకులు



ప్రగతి నగర్, అలీఫ్ ఇండస్ట్రియల్ ఏరియాలలో నిర్వహించిన నిరసన ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్మికులు




కార్మిక సంఘాల సమ్మెకు మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మరియు హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ నాయకులు




నార్సింగిలో జరిగిన సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న కార్మికులు,సిఐటియు నాయకుల దృశ్యం




ఆర్.టి.సి.క్రాస్ రోడ్ లో బహుజన వామపక్ష కార్మిక సంఘాల ప్రదర్శన, ధర్నా




నారాయణగూడలో భారీగా ప్రదర్శన నిర్వహిస్తున్న ఐఎన్‌టియుసి కార్యకర్తలు




జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఆదిల్‌షరీఫ్, యూనియన్ నేతలు




రాజేంద్రనగర్ ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఆనంద్ ఆధ్వర్యంలో ఆరంఘర్ చౌరస్తాలో నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

# నగరంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

### బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించుకోవాలి : ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

**మెహిదీపట్నం, జులై 9, ప్రభాతవార్త :** బోనాల ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని, అందులో భాగంగా దేవాలయాలకు నిధులను కూడా విడుదల చేస్తుందని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాలలో భాగంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కార్వాన్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ ఝాన్సిగంజ్ దేవాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ లు హాజరై చెక్కులను అందచేశారు. బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని, ప్రజలందరూ బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవో పేతంగా నిర్వహించుకోవాలని పట్నం మహేందర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా కార్వాన్ నియోజకవర్గంలో మొత్తం 176 దేవాలయాలకు గాను 121 దేవాలయాలకు మొత్తంగా రూ. 77 లక్షల 25 వేల 525 నిధులను విడుదల చేయడం జరిగింది. ఇందులో గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారికి రూ. 11 లక్షలు, సబ్జమండి, నటరాజ్ నగర్ నల్ల పోచమ్మ మహంకాళి దేవాలయానికి రూ.11 లక్షల అందించడం జరిగింది. కార్యక్రమంలో గోల్కొండ తాసిల్దార్ అహల్య, కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇంచార్జ్ ఉస్మాన్ బిన్, గోల్కొండ జగదాంబికా మహంకాళి దేవాలయ చైర్మన్ కొండెపూడి చంటిబాబు, కాంగ్రెస్ పార్టీ కార్వా నియోజకవర్గ సీనియర్ నాయకులు, గుడిమల్కాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నాగారం వేణు గౌడ్, కాంగ్రెస్ పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు బిజ్జ దురాప్రసాద్ దేవాలయాల చైర్మన్ లు పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కౌసర్.

### బిసి రిజర్వేషన్లు పెంచాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

**-15న ఇందిరాపార్కులో "బిసిల మహాధర్నా" -వెనకబడిన తరగతుల ప్రజాప్రతినిధుల వేదిక**

**హైదరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించి దాన్ని చట్టబద్ధం చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బిసి ప్రజాప్రతినిధుల ఫోరం డిమాండ్ చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరమ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం, తెలంగాణ ఎంపిటిసిల సంఘం, తెలంగాణ జడ్పీటిసిల సంఘాలు సంయుక్తంగా ఈనెల 15న ఇందిరా పార్క్‌లో నిర్వహించే బిసిల మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. దీనికి మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, బిసి మేధావుల ఫోరం కన్వీనర్ మాజీ ఐఎఎస్ చిరంజీవులు హాజరై ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్రభుత్వం నిర్వహించే క్యాబినేట్ సమావేశంలో ఎన్నికల ముందు చెప్పిన విధంగా కామారెడ్డి డిక్లరేషన్‌లో పెట్టిన ప్రతిహామీని చర్చించి నెరవేర్చాలన్నారు.అంతేకాకుండా 33శాతం మహిళా రిజర్వేషన్లలో కూడా బీసీ మహిళ లకు సబ్‌కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షాన పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని బి.సి సామాజిక ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే ఎంపీల వరకు రాష్ట్రం లోని అన్ని రాజకీయ పార్టీలనుంచి ప్రజాప్రతినిధులతో కలిసి సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల రాష్ట్ర అధ్యక్షులు కుమార్ గౌడ్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సుర్వి యాదయ్య, బాలరాజు గౌడ్, ఐలి వెంకన్న, అంబాల నారాయణ, బుర్వి శేఖర్, దుర్గయ్య గౌడ్, సంగెం సూర్య రావు, పొన్నం దేవరాజ్, బత్తుల సిద్దేశ్వర్, నాగేశ్వర్ గౌడ్, కొండల్ గౌడ్, చామకూర రాజు, కేవీ గౌడ్, కోల జనార్ధన్ పాల్గొన్నారు.




పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవులు, గడీల కుమార్‌గౌడ్, సుర్వియాదయ్య తదితరులు

### తెలుగు సాంస్కృతిక, కళా సేవా మూర్తి ధర్మారావు

**చిక్కడపల్లి, జులై 9 ప్రభాతవార్త:** ప్రపంచ అత్యున్నత తెలుగుసాంస్కృతిక, సేవా సంస్థ,తానా ఆధ్వర్యం లో నిర్వహించిన ద్వైవార్షిక సభలలో అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక కళా సేవలందిస్తున్న "సంస్కృతి రత్న",డా.కె ధర్మారావును సత్కరించడం సంతోషంగా ఉందని అంతర్జాతీయ తెలుగుసాంస్కృతిక సారస్వత సంఘం ఇట్క్లా చైర్మన్ సి.రామకృష్ణ వివరించారు. బుధవారం చిక్కడపల్లిలోని సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. తానా సభల చైర్మన్ గంగాధర్ నాదెళ్ల, తానా పూర్వ అధ్యక్షులు జయరాం కోమటి, ముఖ్య కో ఆర్డినేటర్ శ్రీ ఉదయ కుమార్ చాపలమడుగులు అవార్డుతో సత్కరించారన్నారు. ఆరు దశాబ్దాల కళా సేవలను సభకు ఉదాహరించి, ధర్మారావు స్పందనతో, "స్వాగత సత్కారం" చేయడం, ఆయన ప్రపంచ వ్యాప్త, సాంస్కృతిక సినిమా,సకల కళా అకుంఠిత సేవా నిబద్ధత" కు నిదర్శనమని రామకృష్ణ తెలిపారు. ఆరు దశాబ్దాల,నిర్విరామ, ఖండాంతర ,తెలుగు సాంస్కృతిక, కళా సేవా మూర్తి ధర్మారావు అని కీర్తించారు.

### జీడిమెట్ల మార్కండేయనగర్‌లో కార్డన్‌సెర్చ్

**40బైక్‌లు -అక్రమ మద్యం సీజ్**

**కుత్బుల్లాపూర్, జూలై 9 ప్రభాతవార్త :** జీడిమెట్ల మార్కండేయనగర్‌లో నాఖాబందీ( కార్డన్‌సర్చ్ ) నిర్వహించారు. బాలానగర్ సహాయ పోలీసు అధికారి నరేశ్‌రెడ్డి, జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్, జీడిమెట్ల డిటెక్టివ్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ ఎస్.కనకయ్యల నేతృత్వంలో సుమారు 50మంది పోలీసులు ఈ కార్డన్‌సర్చ్‌లో పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం ఆరు గంటలనఉండి ఎనమిది గంటలవరకు ఈ సర్చ్ నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానికంగా రౌడీషీటర్లకు గుర్తించి వారి కుటుంబ సభ్యుల ముందు వారిని చైతన్యపరిచారు. సుమారు 35 ద్విచక్ర వాహనాలను, మూడు ఆటోలు, ఒక కారు, అక్రమ మద్యం విక్రయించే ఒక బెల్టుషాపును గుర్తించి 20లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాలానగర్ ఎసిపి నరేశ్‌రెడ్డి మాట్లాడుతూ తాము స్వాదీనం చేసుకున్న వవాహలకు సంబందించి సరైన ధృవపత్రాలను అందజేసి తీసుకువెళ్లాలని సూచించారు. ఇద్దరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు, ఆరుగురు సబ్‌ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా బాలానగర్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ నరేశ్‌రెడ్డి మాట్లాడుతూ సైబరాబాద్ పోలీసు కమిషనర్, బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్‌ల ఆదేశాల మేరకు కార్డన్‌సర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. గతంలోని పాత నేరస్థులను కూడా అదుపులోకి తీసుకుని నేరచరిత ఉన్నవారికి కూడా సత్‌ప్రవర్తన ఆధారంగా రౌడీషీట్‌లను తొలగిస్తామని బాలానగర్ ఎసిపి నరేశ్‌రెడ్డి సూచించారు.

### ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలు జరుపుకోవాలి



నిర్వాహకులకు చెక్కులను అందచేస్తున్న పలువురు కార్పొరేటర్లు,

**అఫ్జల్‌గంజ్,జూలై 9ప్రభాతవార్త:** తెలంగాణ బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతియేటా ఆషాడ మాసంలో నిర్వహించే బోనాలకు ప్రభుత్వం తరపున అందించే చెక్కులను శాసనసభ్యులు టి.రాజాసింగ్, జిహెచ్‌ఎంసి ఫ్లోర్‌లీడర్ గొంటిశంకర్‌యాదవ్,కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్,డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్‌బిస్వాలు నిర్వాహకులకు అందచేశారు. బొగ్గులకుంటలోని దేవాదాయశాఖ కమీషనర్ కార్యాలయంలోఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆలయాల నిర్వాహకులతో కలిసి కాంగ్రెస్ నాయకులు,బిజెపి నాయకులు ఉత్సవాల నిర్వాహకులకు చెక్కులను అందచేశారు.ఈసందర్భంగ ఆయనమాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాలకు,సంస్కృతులకు నిలయమైన బోనాల పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో దేవాదాయ ధర్మశాఖ అధికారులు,ఆలయ కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

### తక్షణమే బిసి రిజర్వేషన్లపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోవాలి : బాలగొని బాలరాజు గౌడ్



**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** 42 శాతం బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోవాలని బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్, సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, బీసీ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు సుగూరి దుర్గయ్య గౌడ్లు డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ప్రకటించాకే ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు ఇచ్చి రెండు వారాలు అయిన రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. బుధవారం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ... జివో పేరుతో కాలయాపన చేస్తూ స్థానిక సంస్థల రిజర్వేషన్లను నిర్వర్యం చేసే కుట్రలను సహించబోమని వారు హెచ్చరించారు. తక్షణమే బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు రిజర్వేషన్లు ప్రకటించకపోతే రాజీనామా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సమన్వయ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ యెలికట్టే విజయకుమార్ గౌడ్, బీసీ జన సైన్యం అధ్యక్షులు సింగం నాగేశ్వర్ గౌడ్, బీసీ రచయిత వేదిక అధ్యక్షులు భైరు శేఖర్, ఎంబిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు బడే సాప్, గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బాలగొని వెంకటేష్ గౌడ్, పోతగాని ఐలన్ గౌడ్ పాల్గొన్నారు.

## కోణార్క్‌లో గంజాయి గ్యాంగ్

(మొదటి పేజీ తరువాయి)

ఎక్సైజ్ అధికారులు పలుమార్లు గంజాయిపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టినా పూర్తిస్థాయి ఫలితం కనిపించడం లేదు. అయితే, ఎక్సైజ్ అధికారులు గిరిజన తండాల్లో నాటుసారాపై దాడులు నిర్వహించేందుకు చూపిస్తున్నంత ఉత్సాహం గంజాయిపై చూపించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. అరకొర దాడుల్లో పట్టుకున్న గంజాయిపై విపరీతమైన ప్రచారం చేసుకుంటున్నారని గిరిజన సంఘాల నాయకులు మండిపడుతున్నారు. వికారాబాద్ చుట్టు పక్కల ఉన్న పలు రిసార్టులలో కూడా గంజాయి లభ్యమవుతున్నట్లు తెలిసింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డాగా మారిన పలు రిసార్టులపై ముమ్మరంగా దాడులు నిర్వహిస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయి.

**కఠినంగా వ్యవహరిస్తున్నాం**
**బాలకృష్ణారెడ్డి డీఎస్పీ, తాండూరు**

సీఎం ఆదేశానుసారం నిషేధిత మత్తుపదార్థాలపై గట్టి నిఘా పెట్టాం. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా కఠినంగా వ్యవహరిస్తాం. రైల్వేస్టేషన్‌లో నిఘా పెంచాం. అనుమానితులను పట్టుకుంటున్నాం. ఇటీవల పలుమార్లు గంజాయి స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశాం. యువత వీటి బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే పలు విద్యాసంస్థలలో చైతన్య సదస్సులు నిర్వహించారు. ఎక్కడైనా అలాంటి సమాచారం ఉంటే పోలీసులకు తెలిపాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.

## గొర్రెల దాడిలో 21 జీవాలు మృతి

(మొదటి పేజీ తరువాయి)

రైతు తెలిపాడు. ఈ ఘటనపై గ్రామానికి చెందిన బిజెపి నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బీజేపీ షాద్‌నగర్ ఇంచార్జ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య బుధవారం సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత రైతు కృష్ణయ్యను పరామర్శించారు. రైతు కృష్ణయ్య కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, ఇటీవల ఇలాంటి ఘటనల వల్ల రైతులు తీవ్రగ నష్టపోతున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత రైతు కృష్ణయ్యకు న్యాయం చేయాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దుర్ఘటనలు జరిగేందుకు కారణమైన పౌల్ట్రీ పారాలను గ్రామాలకు దూరంగా ఉండే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రైతు కృష్ణయ్యను పరామర్శించిన వారిలో బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, రోళ్ళ రఘురాములు గౌడ్, పద్మ కృష్ణయ్య ముదిరాజ్, కేశంపేట మండల అధ్యక్షురాలు రోళ్ళ రాధిక గౌడ్, నాయకులు పాండురంగారెడ్డి, కంచుకోట నర్సింలు ఎస్. నర్సింహులు, రమేష్, ఆవుల శ్రీశైలం, వెంకటేష్, గడిగే లక్ష్మయ్య, ఎస్. సాయి రామ్, పీ. సాయి రామ్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా బీజేపీ షాద్ నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతూ ఇలాంటి ఘటనల వల్ల రైతులు తీవ్ర నష్టాల్లోకి వెళ్లిపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే సహాయాన్ని ప్రకటించి బాధిత రైతుకు న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు. పశువైద్య శాఖ తక్షణమే స్పందించి గ్రామంలో చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పంచాయతీల్లో 'స్పెషల్' షో అట్టర్ ఫ్లాప్

**పడకేసిన ప్రత్యేక అధికారుల పాలన**

**కోట్‌పల్లి, జూలై 9, ప్రభాతవార్త;** మండల వ్యాప్తంగా 18, గ్రామ పంచాయతీలు ఉండగా ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు కష్టాలలో కొట్టుమిట్టాడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సమయానికి నిధులు అందక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. గ్రామ పంచాయతీల పాలన గాడి తప్పుతోంది. సర్పంచుల పదవీకాలం ముగిసినప్పటి నుంచి పల్లెల పాలనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంచాయతీ ఖాతాల్లో డబ్బులు లేక పనులకు ఆటంకాలు ఏర్పాడాయి. షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగుతూనే ఉన్నది. గత ఏడాది జనవరిలో పంచాయతీల పాలకవర్గాల గడువు పూర్తి కాగా అప్పటి నుంచి పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. పాలకర్గాలు ఉంటే మాత్రమే వచ్చే ఆర్థిక సంఘం నిధులు ఎప్పుడో నిలిచిపోయాయి. కనీస అవసరాలు తీరకపోవడంతో పంచాయతీల్లో పాలన కుంటుపడింది. సొంత డబ్బు ఖర్చు చేయలేక, ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు విడుదల కాకపోవడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వానాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలే పరిస్థితి ఉంది. దీనికి పారిశుధ్య నిర్వహణ అత్యంత కీలకం వాటికి నిధులు అవసరం కుడా ఎక్కువగానే ఉంటుంది. ఒక్కో కార్యదర్శి ఏడాది కాలంలో రూ,1,లక్ష నుంచి,రూ,3 లక్షల వరకు సొంతంగా ఖర్చు చేశారు. అందులో చిల్లిగవ్వ కుడా ఇప్పటి వరకు విడుదల కాలేదు. అయిన్నప్పటికీ వారిపై పని ఒత్తిడితో పాటు ఆర్థిక ఒత్తిడి కూడా తీవ్రమవుతుంది. కేవలం మల్టిపుల్ వర్కర్లు వేతనాలు గ్రామ పంచాయతీ అకౌంట్లలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుంది. మిగతా నిర్వహణ ఖర్చులు మాత్రం మంజూరు కావడం లేదు. కొత్తగా ఎన్నికలు నిర్వహించి సర్పంచులు కొలువుదీరితేనే 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. పాలకవర్గాలు ఉన్న సమయంలో నిధులు రావడం ఆలస్యమైన సర్పంచులు ముందుగా సొంత డబ్బు ఖర్చు చేసి తరువాత తీసుకునే వారు ఇప్పుడా పరిస్థితి లేదు. ఇంకా ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారనే విషయంలో ఎవరికి స్పష్టత లేదు.

**పట్టింపు లేని ప్రత్యేకాధికారులు**

పాలకవర్గాల పదవీకాలం పూర్తియ్యాయని తరువాత గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది.వీరు అప్పటికే వారి పనులు, బాధ్యతలో తీరిక లేకుండా ఉంటున్నారు. ఇలాంటి సందర్భంలో వారికి అదనపు బాధ్యతలు అప్పగించారు. దింతో వారు పంచాయతీల పాలనను పెద్దగా పట్టించుకోవడం లేదు,

**అప్పు తెచ్చి సర్దుబాటు చేస్తున్నాం**
**శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి మోత్కుపల్లి**

సరిపడా నిధులు లేకున్నా నెలసరి ఖర్చులకు సర్దుబాటు చేస్తున్నాం. గ్రామ పంచాయతీ నెల వారి ఖర్చులు, చెత్త సేకరించే ట్రాక్టరుకు డీజిల్, వీధిపాలు, మంచినీటి నిర్వహణలో భాగంగా పైప్‌లైన్ల లీకేజీలు, మోటార్ల మరమ్మత్తులకు అప్పు చేసి ఖర్చు చేస్తున్నాం.

ఇప్పటి వరకు రూ.2,లక్షల పైగా అప్పు అయింది. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేస్తే ఒడ్డున పడతాం. లేకుండా మా కుటుంబాలు రోడ్డు న పడాల్సి వస్తుంది.

## అందరికీ పుస్తకాలు అందాయా?

(మొదటి పేజీ తరువాయి)

మెనూ చార్ట్‌ను ఆమె పరిశీలించారు. మెనూలో ఏమి వండలాలని ఉందని వాటిని పరిశీలించారు. గురుకుల స్కూల్, కళాశాలలో కలిపి ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, ఇంటర్‌లో ఏఏ గ్రూపులు ఉన్నాయి అని ఆమె అడిగి తెలుసుకున్నారు. స్టోర్‌రూమ్‌లోని వంట సామాగ్రిని పరిశీలించి, నాణ్యమైన కాలపరిమితి మించినవి ఏమైనా ఉన్నాయా అని పరిశీలించి వాటిని వినియోగించాలన్నారు. ఆరోగ్య పరంగా విద్యార్థులపై తగిన శ్రద్ధ తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. అందరికి పాఠ్యపుస్తకాలు అందాయా అని గురుకుల పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను, అవసరాలపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గురుకుల ప్రాంగణంలో శుభ్రంగా ఉండాలని, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలోనూ ప్రభుత్వం అందిస్తున్న వసతులను విద్యార్థులకు పూర్తి స్థాయిలో అందేలా చూడటం అధికారుల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి విజయకుమారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఝాన్సీరాణి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్‌కుమార్, శామీర్‌పేట మండల ఎంఇఓ కమలాకర్, ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా మొక్కలు నాటొద్దు

(మొదటిపేజీ తరువాయి)

ప్రమాణాలు విధిగా పాటించాలని సూచించారు. పదికాలల పాటు మనుగడ సాధించు విధంగా ఇంటి నిర్మాణాలు ఉండాలని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణాల పర్యవేక్షణ ఉండాలన్నారు. నిర్మాణ దశలను బట్టి బిల్లులు సకాలంలో చెల్లించే విధంగా సంబంధిత అధికారులు చూడాలన్నారు. చించల్‌పేట ఉన్నత పాఠశాలను సందర్శించారు. ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం పదవ తరగతి గదికి వెళ్ళి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులతో గణితం పాఠ్యాశంపై ఆరా దీశారు. మరోతరగతికి వెళ్ళి ఉపాధ్యాయురాలు యాక్టివిటితో బోధిస్తున్న పాఠాన్ని విని ప్రసంశించారు. అమ్మా ఆదర్శ పాఠశాలలో భాగంగా నిర్వహించిన పనులను కూడా పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నిర్వహణ తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పుస్తకాలు, దుస్తుల పంపిణిపై కూడా విదార్థులను అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ


అమ్మవారిని దర్శించుకున్న ఎంపి ఈటల రాజేందర్

**మేడ్చల్, జూలై 9. ప్రభాతవార్త:** మేడ్చల్ మండల పరిధి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని మునీరాబాద్ గ్రామంలో నల్లపోచమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేకపూజలు, అభిషేకాలు జరిపారు. ఈకార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని అమ్మవారినిదర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అమ్మవారికి మహిళలు బోనాలుసమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గణేష్, బాబుయాదవ్, జగన్‌రెడ్డి, నాయకులు, గ్రామప్రజలు తదదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, జూలై 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో పిఎంఐ పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా గురువారం పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని టిజిఎస్‌పిడిసిఎల్ ఎఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11కెవి యంనంపేట్ ఫీడర్‌పరిధిలోని యంనంపేట్, ఇస్మాయిల్ ఖాన్‌గూడలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, 11 కెవి ఎన్‌ఎఫ్‌సినగర్ ఫీడర్‌పరిధిలోని ఎన్‌ఎఫ్‌సినగర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఎఈ కోరారు.

## అవుషాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన


ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజలో పాల్గొన్న వజ్రేశ్‌యాదవ్

**ఘట్‌కేసర్, జూలై 10, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నారని మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లో బుధవారం ఆయన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు జరిగిన భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు, లబ్దిదారులతో కలిసి ఆయన కొబ్బరికాయలు కొట్టి ఇళ్ల పనులను మొదలుపెట్టారు. ఇందిరమ్మ పథకం కింద ప్రభుత్వం పేదలకు రూ.5లక్షలు ఇస్తుందని లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, గడ్డిఅన్నారం మార్కెట్ డైరక్టర్ చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, కీసరగుట్ట డైరక్టర్ సామల అమరేందర్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ వార్డుసభ్యులు డొంకెన శంకర్‌గౌడ్, మొదబోయిన జంగయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు కవాడి మాధవరెడ్డి, అబ్దుల్‌ఖయ్యూమ్, కవాడి వామన్‌రెడ్డి, కందకట్ల సందీప్‌రెడ్డి, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒకరు మొక్కలను సంరక్షించుకోవాలి

-కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.మాధవరావు

**తలకొండపల్లి జూలై 9, ప్రభాతవార్త:** తలకొండపల్లి భవిష్యత్తు తరాల కోసం మొక్కలు నాటి సంరక్షించాలని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.మాధవరావు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలోని వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. అనంతరం పోలీసులు సైబర్ మోసాలపట్ల అవగాహన కలిగించే క్యాలెండర్లను కళాశాలలో ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.మాధవరావు మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వాతావరణంలో సమతుల్యత కోసం మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.మాధవరావు, అడ్మిషన్ డ్రైవ్ ఇంచార్జ్, లైబ్రేరియన్ జి.షణ్ముఖరెడ్డి, కళాశాల అధ్యాపకులు కృష్ణకాంత్, యాదయ్య, విజయ్‌కుమార్, సంతోష్‌కుమార్, వెంకన్న, పరమేష్, శ్రీనివాస్, గార్గేయ, పద్మ, శ్రీసాయి, రణిషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ లయన్స్‌క్లబ్ చార్టెడ్ కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం

**ఘట్‌కేసర్, జూలై 9, ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ ఆఫ్ ఘట్‌కేసర్ చార్టెడ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎంపిక చేశారు. ఘట్‌కేసర్ పట్టణంలో జరిగిన సమావేశంలో మేడిపల్లి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వేముల నాథంగౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులుగా లయన్ ప్రసాద్, లయన్ అశోక్‌లు వ్యవహరించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపికచేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఘట్‌కేసర్ చార్టెడ్ అధ్యక్షులుగా సార శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా రేసు లక్ష్మారెడ్డి, ఉడుత హిమబిందు, ప్రధానకార్యదర్శిగా బచ్చు ప్రమోద్‌గుప్త, కోశాధికారిగా సన్నిధి కృష్ణప్రసాద్, క్లబ్ మెంబర్‌షిప్ చైరపర్సన్‌గా బచ్చు నాగేశ్‌గుప్తలు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈసందర్భంగా క్లబ్‌లో చందుపట్ల మహేందర్‌రెడ్డి, శ్రీలక్ష్మి, కె.మాధవి, జగదీష్, భోగ హరినాథ్, సార రాజ, కిరణ్, నర్సింగ్‌రావు, చుక్కల రవిశంకర్‌లు సభ్యత్వం తీసుకున్నారు. ఈసందర్భంగా నూతన కమిటీని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి లయన్స్‌క్లబ్ ప్రధానకార్యదర్శి బాలరాజుగౌడ్, లయన్ శారద, లయన్ లావణ్య, లయన్ సందీప్ పాల్గొన్నారు.

## గురుపౌర్ణమికి ముస్తాబైన ఆలయాలు

**యూసుఫ్‌గూడ, జూలై 9, ప్రభాతవార్త:** వెంగళ్‌రావునగర్ జిటిఎస్‌కాలనీ శ్రీవారాంజనేయ భవానీశంకర అయ్యప్పస్వామి సాయిబాబా దేవస్థానంలో గురుపౌర్ణమి మహోత్సవాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈనెల 10 గురువారం రోజున సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి మహోత్సవం అత్యంత వైభవంగా జరపనున్నామని ఆలయ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ గుమ్మడిదల సుధాకర్ తెలిపారు.

**బోరబండలో..**

బోరబండ స్వరాజ్‌నగర్‌లోని శ్రీహరిహర క్షేత్రంలో గురుపౌర్ణమి మహోత్సవ వేడుకలను గురువారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ నిర్వాహకులు కల్వల సత్యనారాయణ రావు పేర్కొన్నారు.

# జర్నలిస్టు రక్షణ చట్టాలను తీసుకురావాలి

-మెయిన్ స్ట్రీమ్ మీడియా గౌరవ అధ్యక్షుడు ఖాజాపాష
-సమ్మెకు మద్దతు తెలిపిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్
-షాద్‌నగర్‌లో సార్వత్రిక సమ్మెను పురస్కరించుకొని భారీర్యాలీ



సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు

**షాద్‌నగర్, జూలై 9, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్రం రద్దు చేయడం తగదని షాద్‌నగర్ డివిజన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకుడు అన్నారు. జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాల రద్దును నిరసిస్తూ సార్వత్రిక సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈసందర్భంగా షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్టు, మెయిన్‌స్ట్రీమ్ మీడియా గౌరవ అధ్యక్షుడు ఎం.డి.ఖాజాపాష (కెపి) సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపారు. బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సార్వత్రిక సమ్మెలో ఫెడరేషన్ జర్నలిస్టులు పాల్గొని మాట్లాడారు. వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన చట్టం 195లో కేంద్రం అమలులోకి తీసుకువచ్చిందని, అలాగే వేతనాల చెల్లింపునకు సంబంధించిన చట్టం 1958 నుండి అమలుచేయడం జరిగిందన్నారు. అటువంటి చట్టాలను 70సంవత్సరాల తర్వాత రద్దు చేయడం వల్ల జర్నలిస్టులకు తీవ్రనష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. కాబట్టి కేంద్రం రద్దుచేసిన ఈరెండు చట్టాలను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్‌చేశారు. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారిందని, జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో సంక్షేమం కొరవడిందని, అలాగే ఉద్యోగ భద్రతతో పాటు వేతనాల చెల్లింపులు, దాడుల నియంత్రణకు సంబంధించి సరైన చట్టాలు లేవని, అందువల్ల మీడియాకమిషన్ ఏర్పాటును తాము ఎప్పటి నుండో స్వాగతిస్తున్నామన్నారు. వీటితో పాటు అటాక్స్ కమిటీలు, ఇతర ప్రభుత్వ కమిటీలలో కూడా జర్నలిస్టు సంఘాలకు విధిగా ప్రాతినిథ్యం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఫెడరేషన్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేందర్‌గౌడ్, నరేష్, ఫెడరేషన్ నాయకులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు శీనయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సార్వత్రిక సమ్మెకు మద్దతుగా కాంగ్రెస్‌పార్టీ నాయకుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు బీస సాయిబాబు, గిరిజన సంఘం జిల్లా నేత ఈశ్వర్‌నాయక్, ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి, గణేష్, మల్లేష్, సత్యం, కోటీశ్వరరావు, మధ్యాహ్నభోజన కార్మికసంఘం నాయకులు శ్రీలత, సుమలత, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు యాదయ్య, మాదమ్మ, రాజు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రాధిక, సరిత, లక్ష్మి, అనిత, ఆర్పీ యూనియన్ నాయకురాలు అనిత, సెకండ్ ఎఎన్ఎంనాయకులు అరుణ, నవనీత, అలివేలు, అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు జయమ్మ, సరిత, సిఐటియు నాయకులు చంద్రమౌళి, కురుమయ్య, రాజు, మహ్మద్, బాబు, జిల్లాకార్యదర్శి నరసింహులుగౌడ్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్, డివిజన్‌నాయకులు వెంకటేష్, రైతు సంఘంనాయకుడు పద్మారెడ్డి పాల్గొన్నారు.

## కేంద్రమంత్రిని కలిసిన బిజెపి నేత


కేంద్రమంత్రి జయంత్‌కుమార్‌చౌదరితో శ్రీవర్ధన్‌రెడ్డి

**షాద్‌నగర్, జూలై 9, ప్రభాతవార్త:** ఢిల్లీలో కేంద్ర నైపుణ్య అభివృద్ధి, పారిశ్రామికశాఖ మంత్రి జయంత్ కుమార్‌చౌదరిని ఆయన స్వగృహంలో కలుసుకొని శుభాకాంక్షలు తెలిపినట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నాయకత్వంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం అనేకకార్యక్రమాలు చేపట్టిందని, గతప్రభుత్వాలు వాటిని వినియోగించుకోలేకపోవడం వల్ల ఎంతోమంది నష్టపోయారని అన్నారు. అనంతరం ఎపి భవన్‌లో ఆయాపనుల నిమిత్తం ఢిల్లీ వచ్చిన షాద్‌నగర్ టివి9 విలేకరి శివను కలిశారు. టివి9 శివ జన్మదినం బుధవారం ఉందని తెలియడంతో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

-ప్రారంభ పోటీలో గెలుపొందిన మేడ్చల్ ప్రెస్ క్లబ్ టీం


టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రెస్‌క్లబ్ సభ్యులు, పోలీస్ టీం సభ్యులు

**మేడ్చల్, జూలై 9. ప్రభాతవార్త:** మేడ్చల్ మండలంలోని నూతనకల్ గ్రామంలోగల జెఎస్ఆర్ క్రికెట్ స్టేడియంలో గుండ్లపోచంపల్లి టి20కప్ టోర్నమెంట్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌లో మేడ్చల్ ప్రెస్ క్లబ్ టీం, పేట్‌బషీరాబాద్ పోలీస్ టీం బృందాలు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన ప్రెస్ క్లబ్ టీం బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 16ఓవర్లల్లో 6వికెట్ల కోల్పోయి 138 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన పోలీస్ టీం 16ఓవర్లల్లో 127పరుగులు చేయగా 11పరుగులతో మేడ్చల్ ప్రెస్‌క్లబ్ గెలుపొందింది. ఈ కార్యక్రమంలో పేట్‌బషీరాబాద్ ఎస్ఐ ప్రవీణ్, మేడ్చల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హరినాథ్, ఎలక్ట్రానిక్‌మీడియా అధ్యక్షుడు మహేష్, కమిటీ సభ్యులు లక్ష్మణ్, మల్లారెడ్డి, భాస్కర్, శివ, వెంకట్‌రెడ్డి, మహేష్, రాజశేఖర్, వెంకట్, నందు, ఆనంద్, ఖాజా, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ అభివృద్ధికి నిధుల మంజూరు

-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, జూలై 9, ప్రభాతవార్త:** షాద్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల కోసం వరుసగా నిధులు మంజూరు చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తాజాగా మినరల్ ఫౌండేషన్ ద్వారా రూ.1 కోటి 20 లక్షల 30 వేలు మంజూరు చేసినట్లు మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్ తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం గిరిజన ఆదివాసీ కోఆర్డినేటర్ పి.రఘు, బాలరాజు గౌడ్, అగ్గనూరు బస్వం, ఇబ్రహీం, అప్పి, లింగారెడ్డిగూడ అశోక్‌లతో కలిసి ఆయన మీడియాసమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌదరిగూడమండలం రావిర్యాలగ్రామంలోని పాఠశాలకు రూ. 30లక్షలతో అదనపుగదుల నిర్మాణం, చేగిరెడ్డి ఘనాపూర్‌లో రహదారి, కేశంపేట మండలంలో రూ.20లక్షలతో భవన నిర్మాణం, నిర్దవెల్లి గ్రామంలో రూ.10 లక్షలతో రహదారులు, ఈద్గా మరమ్మతులు, ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామంలో రూ.15లక్షలతో సిసిరోడ్లు, నందిగామ మండలంలోని కుమ్మరికుంట - వీర్లపల్లి మధ్య సిసిరోడ్డు నిర్మాణం, అంతిరెడ్డిగూడ - అప్పారెడ్డిగూడ గ్రామాల సిసిరోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. తొందరలోనే పనులకు సంబంధించి టెండర్లు పూర్తి చేస్తామని వెల్లడించారు.

## రోడ్డుపై గుంతలు పూడ్పించిన ట్రాఫిక్ పోలీసులు

**చేవెళ్ల, జూలై 9, ప్రభాతవార్త:** శంకర్‌పల్లిలో ఫతేపూర్ బ్రిడ్జి నుంచి కంది వైపు వెళ్లే రోడ్డుపై, ఫతేపూర్ బ్రిడ్జి నుంచి శంకరపల్లి చౌరస్తా వరకు గల రోడ్డుపై వర్షానికి భారీగా గుంతలు పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్ వెంకటేశం సిబ్బందితో కలిసి రోడ్డుపై గుంతలను సిమెంట్ కాంక్రీట్‌తో పూడ్చి వేయించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ వర్షాలతో రోడ్లు దెబ్బతిన్నాయని వాహనదారులు జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## నేడు కరంట్ బంద్

**మేడ్చల్, జూలై 9. ప్రభాతవార్త:** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు కరంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఎఈ విజయ్‌కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని కండ్లకోయ ఫీడర్‌లోని కరెంట్ వైర్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున నేడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కండ్లకోయ, సుతారిగూడ గ్రామాలు, రైల్వే ట్రాక్ లైన్‌లో కరెంట్ ఉండదని తెలిపారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



యాచారంలో బందుకు పిలుపునిస్తూ ర్యాలీగా వెళ్లిన సిపిఎం నాయకులు

**యాచారం, జూలై 9, ప్రభాతవార్త:** యాచారంమండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నుండి సాగర్ రహదారిపై దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె భారీ ప్రదర్శన, నిరసన చేపట్టి ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ ఎస్.చందు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బి.మధుసూదన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికవర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్‌కోడ్స్‌ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను, రంగాలను ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పవద్దని, నాలుగు లేబర్‌కోడ్స్‌ను రద్దు చేయాలని, ఎనిమిదిగంటల పనివిధానాన్ని యథావిధిగా అమలు చేయాలని, 282 జియోని వెంటనే రద్దుచేయాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీసవేతనాలు రూ.26000పెంచాలి. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి, సంఘటిత అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. కార్మికులందరికీ సామాజిక భద్రతను ఏర్పాటు చేయాలి. నాలుగు లేబర్ కోడ్స్ అమలవడం వల్ల కార్మికులందరికీ సంఘం పెట్టుకునే స్వేచ్ఛ ఉండదన్నారు. జీతం పెంచమని అడిగే హక్కు ఉండదు. ఉద్యోగ భద్రత ఉండదు. కార్మికసంఘాలని లేకుండా రద్దుచేస్తే, కార్మికులకు స్వేచ్ఛ అనేది ఉండదు. సెలవులు ఉండవు. ఉపాధి అవకాశాలు ఉండవు. కావున కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు రాష్ట్రప్రభుత్వం కూడా యథావిధిగా అమలు చేస్తున్నదని, కార్మికుల శ్రమని దోచుకుంటూ జలగల్లాగా రక్తాన్ని పీడిస్తున్న పరిస్థితి ఉందన్నారు. అదనంగా పనిచేయించుకుని వేతనంమాత్రం వాటికి తగ్గట్టుగా ఓటిలు కట్టించటంలేదు. పనిగంటలు పెంచి కార్మికుల రక్తాన్నిపీల్చేవిధంగా కొత్త చట్టాలని తెస్తున్నారు. కావున 4లేబర్‌కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, కావున దేశవ్యాప్తంగా సమ్మె యాచారంలో విజయవంతంగా నిర్వహించటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య, సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి పి.బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్.చందునాయక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య, కెవిపిఎస్ మండల కార్యదర్శి నానక్ నగర్ మాజీ సర్పంచ్ డి.పెద్దయ్య, వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు పేరాటి వెంకటయ్య, పిఎన్ఎం జిల్లా నాయకులు భూషణ్, ఎస్ఎఫ్ఐ మండలకార్యదర్శి విప్లవకుమార్, మహిళాసంఘం జిల్లా నాయకురాలు ఎస్.మోనిక, జిఎంపిఎస్ నాయకులు బర్ల మల్లేష్, ప్రజాసంఘాల నాయకులు ఉడతల జంగయ్య, లాజర్, శ్రీరాములు, జంగయ్య, ఆంజనేయులు, కుమార్, భాస్కర్, గోపాల్, శ్రీశైలం, పి.సత్యం, అంగన్‌వాడీ ఆండాలు, భారతమ్మ, మిషన్ భగీరథ యాదయ్య, వెంకటేష్, రవి, క్రీడా రాములు, కృష్ణ, మధ్యాహ్న భోజనం నరేందర్, పద్మ, ఆశ, శోభ, బాలమణి, బిసి డబ్ల్యూ బాల్‌రాజ్, శ్రీరాములు గ్రామ పంచాయతీ బోడ కృష్ణ, రాము, కార్మికులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోనాల పండుగకు సౌకర్యాలు కల్పించాలి

-డిసి రవికుమార్‌కు బిజెపినేతల వినతి


డిసి రవికుమార్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న బిజెపినేతలు

**అత్తాపూర్, జూలై 9, ప్రభాతవార్త:** బోనాలు పండుగను పురస్కరించుకొని రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా రానున్న బోనాలు పండుగను దృష్టిలో ఉంచుకుని పలుసౌకర్యాలపై ప్రత్యేకసమావేశం నిర్వహించారు. 20,21వ తేదీల్లో జరగనున్న బోనాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. శివారంపల్లి, రాజేంద్రనగర్, ఉప్పర్‌పల్లి, బుద్వేల్ ఎర్రబొడ ప్రాంతాలను కవర్‌చేసే ఈడివిజన్‌లో శానిటేషన్, వీధిదీపాల నిర్వహణ, రోడ్లపై గుంతల పూరింపు, ఫాగింగ్ కార్యకలాపాలపై సమగ్ర చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ కమిషనర్ రవి కుమార్‌కు బిజెపినేతలు వినతిపత్రం అందజేశారు. ఈసమావేశంలో రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి శ్రీధర్, సత్యనారాయణముదిరాజ్, కోరాని సదానంద్, హరికిషన్, సోల్కర్‌రెడ్డి, బండారి బాలకృష్ణ, మల్లేష్‌చారి, విజయ్‌యాదవ్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ లేని హోటల్స్ సీజ్

-ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి: డిసి


టిఫిన్‌సెంటర్‌ను జిహెచ్ఎం సిటి అధికారులు సీజ్‌చేస్తున్న దృశ్యం

**అత్తాపూర్, జూలై 9, ప్రభాతవార్త:** నిబంధనలకు అనుగుణంగా హోటల్స్, షాపులు నడపాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ హెచ్చరించారు. బుధవారం అత్తాపూర్‌జంక్షన్ వద్ద ట్రేడ్ లైసెన్స్‌లేకుండా నడుస్తున్న టిఫిన్‌సెంటర్, ఫుట్‌పాత్ ప్రాంతాన్ని ఆక్రమించిన మరో టిఫిన్‌సెంటర్‌ను జిహెచ్ఎంసిటి అధికారులు సీజ్ చేశారు. ఈసందర్భంగా డిసి రవికుమార్ మాట్లాడుతూ, హోటల్ నిర్వాహకులకు పలుమార్లు సూచించినా వినకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తూ వ్యాపారాలు చేసుకోవాలని, అధికారులకు సహకరించాలని డిసి రవికుమార్ తెలిపారు.

## సార్వత్రిక సమ్మెలో ర్యాలీ..కార్మికుల నినాదాలు



సమావేశంలో మాట్లాడుతున్న టాస్కా కార్యదర్శి వేణుమాధవ్

**ఘట్‌కేసర్, జూలై 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం అయ్యింది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్‌కోడ్స్‌కు నిరసనగా సిఐటియు, ఎఐటీయుసిల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిపారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు కంపెనీలు, మున్సిపల్, మధ్యాహ్నభోజన కార్మికులు, అంగన్‌వాడీ, ఆశవర్కర్లు, డ్రైవర్ల యూనియన్ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులను బహిష్కరించారు. జోడిమెట్ల నుంచి ఘట్‌కేసర్ పట్టణంలోని బ్రూక్‌బాండ్ వెంచర్ వరకు నినాదాలు చేస్తూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో సిఐటీయు నాయకులు చింతల యాదయ్య, సీపీఎం మండల కార్యదర్శి ఎన్.సబిత, ఏఐటీయుసి రాష్ట్ర నాయకులు కల్లూరి జయచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్, టాస్కా కార్యదర్శి అళవంధాన్ వేణుమాధవ్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎన్.సృజనలు పాల్గొని మాట్లాడారు. 29 కార్మిక చట్టాలను 4 లేబర్‌కోడ్స్‌గా మార్చి కార్మికులకు కేంద్రం అన్యాయం చేస్తుందని విమర్శించారు. అన్ని రంగాల కార్మికులను పర్మనెంట్ చేసి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి, సిఐటియు నాయకులు శ్రీనివాస్, యాదగిరి, అశోక్, రాంచందర్, పేరి జాన్, సుచిత్ర, లక్ష్మి, శ్రీనివాస్‌పుష్ప, భాస్కర్, చంద్రమోహన్, నాగమణి, మల్లేశ్, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం

-కార్పొరేటర్ సంగీతగౌరిశంకర్


సిసిరోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సంగీతగౌరిశంకర్

**అత్తాపూర్, జూలై 9, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ఆదర్శడివిజన్‌గా అత్తాపూర్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధిచేస్తున్నామని కార్పొరేటర్ సంగీతగౌరిశంకర్ పేర్కొన్నారు. బుధవారం అత్తాపూర్‌డివిజన్‌లో పలుఅభివృద్ధి కార్యక్రమాలకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. హైదర్‌గూడ లక్ష్మీనగర్‌లో సిసిరోడ్డు,రాంబాగ్‌లో నల్ల పోచమ్మ దేవాలయంలో సిసిరోడ్డు, శివనగర్, సిసిరోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమరయ్య అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ టిఆర్ఎస్ నాయకులు వనం శ్రీరామ్ రెడ్డి, వనం నరసింహ, ఎస్.బి.హరినాథ్, శశికాంత్‌శర్మ, విమల్‌శర్మ, సంతోష్, జిహెచ్ఎంసి అధికారులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు

**యూసుఫ్‌గూడ, జూలై 9, ప్రభాతవార్త:** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను డాక్టర్ నీలిమా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నీలిమాశ్రీనివాస్ తెలిపారు. ప్రతి నెల 9వ తేదీన నీలిమ9 పేరుతో గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరుగుతుందని పేర్కొన్నారు.

